# నినాదం

నిఖార్సైన జర్నలిజం

## ఖమ్మం - వరంగల్ - నల్గొండ

శనివారం, 08 ఆగస్టు 2026




### మూలమలుపులో మరణపు ఉచ్చుగా మారిన ఇల్లు..!

- రహదారికి అడ్డంగా ఉన్న ఇంటిని తొలగించాలని డిమాండ్
- బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ

2



### ప్రజాసేవే పరమావధిగా..

**ఆపదలో అండగా బీర్ల అనిత**

- నిరుపేద కుటుంబాలకు భరోసా
- ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత
- ఉచిత అంబులెన్స్ సేవలతో ఆపదలో ప్రాణరక్షణ
- పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆసరా
- బీర్ల ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు

3

ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ, నిరుపేదల కన్నీటిని తుడుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణిగా ప్రజలకు చేరువైన ఆమె బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె చేపడుతున్న సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం

ఆలేరు, ఆగష్టు 07(నినాదం)



## పంచాయతీ తీర్మానం ఒకచోట...

# భవన నిర్మాణం మరోచోట..!

### ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**అశ్వాపురం, ఆగస్టు 7 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని తుర్రం వారి గూడెం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం, ప్రభుత్వ స్థలం కేటాయింపులో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. 2022--23 ఆర్థిక సంవత్సరంలో తుర్రం వారి గూడెం గ్రామ పంచాయతీకి నూతన భవనం మంజూరైంది. ఈ భవనాన్ని ప్రభుత్వ స్థలంలోనే నిర్మించాలని గ్రామ పంచాయతీ సమావేశంలో స్పష్టంగా తీర్మానం చేసినప్పటికీ, ఆ తీర్మానానికి విరుద్ధంగా అధికారుల దృష్టికి తీసుకురాకుండానే ఒక ప్రైవేట్ స్థలంలో భవన నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. పంచాయతీ భవనం కోసం కేటాయించిన అసలైన ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉండటంతో, కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ స్థలంలో భవనం నిర్మించాలని తీర్మానం చేసి, అనంతరం ప్రైవేట్ స్థలంలో నిర్మాణం చేపట్టిన వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి , జిల్లా పంచాయతీ అధికారి , తహసిల్దార్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అలాగే, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సదరు ప్రభుత్వ స్థలాన్ని సర్వే నిర్వహించి, హద్దులు నిర్ధారించి, ఆక్రమణదారుల నుంచి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.ఆక్రమణ ముప్పులో ఉన్న ప్రభుత్వ స్థలంలో గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వి.ఓ భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు.అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించకపోతే గ్రామస్తులందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని హెచ్చరించారు.

## సేంద్రియ వ్యవసాయం మంచిది

- మునుగోడు నియోజకవర్గం లో రైతులను పామ్ ఆయిల్ సాగు చేసేలా ప్రోత్సహించాలి
- ప్రతి గ్రామం నుండి సిన్సియర్‌గా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను ఎంపిక చేయండి
- చండూరు మండల పరిషత్ కార్యాలయం సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




6



### రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...
- ఆగస్టు 15 నుంచి ఆసరా పింఛన్లు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

8

# మహాధర్నా విజయవంతం చేయాలి

- తొలి దశ లో భాగంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు



**ఆళ్లపల్లి ,ఆగస్టు 07 (నినాదం):**
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం, కొత్త పీఆర్సీ అమలు కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిఎస్‌సి) అద్వర్యలో 4 దశల లో ఉద్యమ కార్యాచరణ చేపట్టాము అని, ఈ ఉద్యమంలో ఉపాధ్యాయులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ నాయకులు పిలుపునిచ్చారు.

తొలి దశ ఉద్యమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆళ్లపల్లి, ఆశ్రమ ఉన్నత పాఠశాల అనంతోగు, జిపిఎస్ మైలారం, జడ్పీహెచ్ఎస్ మర్కోడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయు లు నల్ల బ్యాడ్జీలు ధరించి పి.ఆర్.సి నిర్ణయం పై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిరసన తెలిపారు. రెండోవ దశలో ఆగస్టు 12, 13వ తేదీన మండల కేంద్రాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరుగుతుందని మూడవ దశలో ఆగస్టు 21 నుండి 26 వరకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ఉపాధ్యాయ నాయకుల విస్తృత పర్యటనలు కొనసాగుతాయి అని తెలిపారు. చివరి దశలో ఆగస్టు 29న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీ “మహా ధర్నా” నిర్వహించనున్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే సెప్టెంబరులో “చలో అసెంబ్లీ” కార్యక్రమం నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. బాబులాల్, సిహెచ్. భద్రమ్మ, రాష్ట్ర నాయకులు ముడిగ సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, నాయకులు జి. కుమార్ రాజా, పి. వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మ, బాలాజీ, ఇంగ్లీష్ వీరన్న, హిందీ వీరన్న, సాంబశివరావు, కృష్ణ, నాగమణి, మమతా రాణి, లీలావతి, లక్ష్మి, రాంబాబు, పద్మావతి, అభిజ్ఞ జ్యోతి, జి. చందర్ రావు, హరినాథ్, బన్సీలాల్, సురేష్, ప్రవీణ్ కుమార్, సీనేశ్వర రావు, ఎస్.కె. పాషా, రేణుక, ప్రేమ్ కుమార్, కొమరం లాలయ్య, వెంకట రమణ, లక్ష్మీనారాయణ, సంపత్, శ్రీను, చిన్న, పూర్ణ, బిక్షమయ్య, స్వరూప, వసంతరావు, ప్రసాదరావు, వసంత, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హీరో ప్రభాస్ కోసం అభిమాని పాదయాత్ర

### తల్లాడకు చేరుకున్న బత్తుల తిరుపతరావు

**తల్లాడ, ఆగస్టు 7(నినాదం )**
తన అభిమాన హీరో ప్రభాస్‌ను ఎలాగైనా కలవాలనే బలమైన సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కూనపరాజుపర్వ గ్రామానికి చెందిన బత్తుల తిరుపతరావు పాదయాత్ర చేపట్టారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రభాస్‌ను కలిసేందుకు ఆయన తన గ్రామం నుంచి కాలినడకన బయలుదేరారు. ఈ పాదయాత్రలో భాగంగా తిరుపతరావు గురువారం 6వ తేదీన తిరువూరు కల్లూరు మండలాల మీదుగా ప్రయాణించి శుక్రవారం 7వ తేదీన తల్లాడ మండలానికి చేరుకున్నారు. దారిపొడవునా ప్రభాస్ అభిమానులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తిరుపతరావు చూపిస్తున్న అభిమానాన్ని అభినందిస్తూ ఆయనకు మద్దతుగా నిలిచారు. అభిమాన హీరోను కలిసి తన కలనెరవేర్చుకుంటాననే నమ్మకంతో ఆయన ముందుకు సాగుతున్నారు.




# మూలమలుపులో మరణపు ఉచ్చుగా ఇల్లు..!

- రహదారికి అడ్డంగా ఉన్న ఇంటిని తొలగించాలని డిమాండ్
- బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ



**అశ్వాపురం, ఆగస్టు 7(నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రం నుంచి గొందిగూడెం వయా మొండికుంట గ్రామానికి నిర్మిస్తున్న నూతన రహదారి ఓ ఇంటి కారణంగా సగంలోనే నిలిచిపోయిందని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆరోపించారు. రహదారికి అడ్డంగా ఉన్న ఇంటిని తొలగించకపోవడంతో రోడ్డు నిర్మాణం పూర్తికాక మూలమలుపు వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇదే మూలమలుపు వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు గాయపడటంతో ఆసుపత్రుల పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.
అలాగే, గతంలో రహదారి నిర్మాణం చేపట్టిన తర్వాత మిగిలిన ప్రభుత్వ స్థలంలోనే సదరు ఇంటి నిర్మాణం అక్రమంగా చేపట్టారని స్థానిక ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆయుర్వేద ఆసుపత్రి సమీపంలోని ఈ మూలమలుపు వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానికొకటి కనిపించని పరిస్థితి నెలకొనడంతో ప్రమాదాల ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, లారీలు, పాఠశాల బస్సులు తదితర వాహనాలు ఈ ప్రాంతంలో భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని వాపోయారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఎవరికీ అన్యాయం జరగకుండా చట్టపరమైన విధానంలో నష్టపరిహారం అందించి, రహదారికి అడ్డంగా ఉన్న ఇంటిని తొలగించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన ఈ సమస్యను ఇకనైనా పరిష్కరించి, భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకముందే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ”ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదం జరగకముందే పరిష్కారం చూపాలి” అని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మడిపల్లి రమేష్, మాల మహానాడు సహాయ కార్యదర్శి మేకల భాస్కర్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు గుంతలకు చెక్..

- రాసన్నగూడెంలో మట్టి పోయించి రాకపోకలకు ఊరట
- సర్పంచ్ మడకం విజయ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో మరమ్మతు పనులు

**ములకలపల్లి, ఆగస్టు 07 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రాసన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఏర్పడిన గుంతలను శుక్రవారం సర్పంచ్ మడకం విజయ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో మట్టి పోయించి సరిచేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడకం విజయ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను ఎప్పటికప్పుడు మరమ్మతు చేయడానికి గ్రామ పంచాయతీ చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## తల్లి పాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి

**వేములపల్లి, ఆగస్టు 7(నినాదం)**
చిన్నారులకు తల్లి పాలు పట్టడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ పరిమి రజిని తెలిపారు. దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం మొల్కపట్నం మొదటి, రెండో అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ ఆదేశాల మేరకు శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జెర్రిపోతుల మౌనిక సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు మొదటి టీకాగా పనిచేస్తూ పిల్లల్లో మేధోశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఆరు నెలల వయసు వచ్చే వరకు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, ఏడో నెల ప్రారంభంలో అన్నప్రాసన చేసి ఇంట్లో తయారుచేసిన పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని కోరారు. క్రమం తప్పకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు అండాశయ, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లు రాకుండా రక్షణ లభిస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, ప్రసన్న, అంగన్వాడీ టీచర్లు యాదమ్మ, రజిత, ఆయా రజిత, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై గ్రామ గ్రామాన పోరాటాలకు సిద్ధం కావాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు**



**వేములపల్లి, ఆగస్టు 7(నినాదం)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను దారుణంగా మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామ గ్రామాన పోరాటాలకు సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వేములపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు, నాయకులకు పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన మాటను నీరుగార్చిందని తెలిపారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ఎండగట్టేందుకు బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. మండలంలోని ప్రతీ గ్రామంలో పూర్తిస్థాయి కమిటీలను వెంటనే నియమించి పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్దేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు తక్షణమే స్పందిస్తూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, బాధితుల తరఫున పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాంరెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లెదు లవయ్య, మండల ఉపాధ్యక్షులు పెదమం ప్రసాద్, మండల కార్యదర్శులు చింతకాయల సైదులు, లేకీ రెడ్డి ప్రసాద్ రెడ్డి, నాయకులు చక్కని ఉపేందర్, మానపురి పురుషోత్తం, మాతంగి ప్రభాకర్, నిమ్మన గోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేఖర్, కంకణాల కుమార్, మధు, నితీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు, ఆగస్టు 7(నినాదం):** యాదగిరిగుట్ట పట్టణ సమగ్ర అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం ఉదయం పట్టణంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాతగుట్ట రోడ్డు, బీసీ కాలనీ, నల్లచెరువు, అంగడి బజార్, బాలికల వసతి గృహం, పెద్దమోరి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

**నల్లచెరువు పనుల పరిశీలన**

నల్లచెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల పురోగతిని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకుని వేగం పెంచాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాతగుట్ట రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద గోడ సమస్యను పరిష్కరించి నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. సమీపంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

**డ్రైనేజీ, రహదారులకు శాశ్వత పరిష్కారం**

పెద్దమోరి ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. పట్టణంలో డ్రైనేజీ, రహదారులు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కా రం చూపేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**

బీసీ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సహకారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విద్యార్థులతో కలిసి అల్పాహారం**

బీసీ కాలనీలోని బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులకు కుర్చీలు, ప్లేట్లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల కోరిక మేరకు గతంలో మంత్రి కొండా సురేఖను కోరగా, యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు సహకారంతో కుర్చీలు సమకూర్చినట్లు తెలిపారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి చదువు, వసతి, భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులకు స్వయంగా వడ్డిస్తూ వారితో మమేకమయ్యారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వసతి గృహంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి స్థల పరిశీలన**

యాదగిరిపల్లి, అంగడి బజార్ ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన స్థల సేకరణ చేపట్టి కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో మమేకమై సమస్యలపై ఆరా పాతగుట్ట ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులను కలిసి రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి పనులు నత్తనడకన సాగకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**గౌడ్ అన్నలతో ఆత్మీయ పలకరింపు**

పాతగుట్టలోని కల్లు కాంపౌండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గౌడ్ వృత్తిదారులతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు కల్లు స్వీకరించారు. గౌడ్ వృత్తిదారుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించడం, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడమే మార్నింగ్ వాక్ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు యాదగిరిగుట్టకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



## సీపీఐ ప్రజా చైతన్య జీపు యాత్రను విజయవంతం చేయాలి...

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

**మోటకొండూరు, ఆగస్టు 07(నినాదం)** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ చేపడుతున్న ప్రజా చైతన్య జీపు యాత్రను ఆలేరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మోటకొండూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పాదయాత్రలు, జీపు యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక ధరల భారం మోపుతున్నాయని విమర్శించారు. విద్య,వైద్యం,డీజిల్, పెట్రోల్,నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతున్నాయని, రైతులకు ఎరువులపై సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10,11 తేదీల్లో ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించనున్న సీపీఐ ప్రజా చైతన్య జీపు యాత్రలో పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు,యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం,మండల సహాయ కార్యదర్శులు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు,మండల కార్యవర్గ సభ్యులు బోల శ్రీనివాస్,పల్లె వెంకన్న, మంచాల రాధమ్మ, పశువుల నరసింహ, ఎండి.షంషుద్దీన్,పైల రాంరెడ్డి,రాపాక ఉమ,సుదగాని వెంకన్న,ఎర్రోజి నాగచారి,గువ్వ వెంకన్న,ఏనుగు వెంకట్ రెడ్డి,జీవికలపల్లి పాండు,పల్లె మదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా..

- నిరుపేద కుటుంబాలకు భరోసా: ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత
- ఉచిత అంబులెన్స్ సేవలతో ఆపదలో ప్రాణరక్షణ: పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆసరా
- బీర్ల ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు

## ఆపదలో అండగా బీర్ల అనిత

**ప్రజల మన్ననలు పొందుతున్నారు. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె చేపడుతున్న సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం**

**ఆలేరు, ఆగస్టు 07(నినాదం):** ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ, నిరుపేదల కన్నీటిని తుడుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న బీర్ల ఫౌం డేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణిగా ప్రజలకు చేరువైన ఆమె బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.



ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఆలేరు నియోజకవర్గంలో ఏ కుటుంబం ఆపదలో ఉందని తెలిసినా బీర్ల అనిత స్పందిస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయి విషాదంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, తక్షణ అవసరాలకు ఉపయోగపడేలా క్వింటాల్ బియ్యం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. కష్టకాలంలో ఆర్థిక సహాయంతో పాటు తమకు అండగా ఎవరో ఉన్నారనే ధైర్యాన్ని కల్పిస్తున్నారు.

**ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూత**

నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం భారంగా మారకుండా బీర్ల అనిత తన వంతు సహకారం అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వివాహాలు నిర్వహించలేని కుటుంబాలను ఆదుకుంటూ వివాహ కానుకలు, ఆర్థిక సహాయం అందిస్తున్నారు. జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టమైన వివాహ సమయంలో ఓ కుటుంబానికి అండగా నిలవడం ద్వారా తన సేవాభావాన్ని చాటుతున్నారు.

**ఉచిత అంబులెన్స్ సేవలు**

అత్యవసర వైద్య పరిస్థితుల్లో సమయానికి ఆసుపత్రికి చేరుకోవడం ఎంతో కీలకం. ఈ విషయాన్ని గుర్తించిన బీర్ల ఫౌండేషన్ ద్వారా ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలు అందిస్తూ వైద్య సహాయం పొందేందుకు మార్గం సుగమం చేస్తున్నారు.

**పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆసరా**

ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్థులను సైతం బీర్ల అనిత ప్రోత్సహిస్తున్నారు. ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువును కొనసాగించలేని విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి విద్యాభ్యాసానికి తోడ్పడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారు.

**ప్రజల కష్టమే: తన బాధ్యతగా**

అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబంలో విషాదం, ఆడబిడ్డల వివాహం, విద్య ఇలా ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో స్పందించాలనే లక్ష్యంతో బీర్ల ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా తమ వంతు సహాయం అవసరమైన వారికి అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు.

**సేవే మార్గంగా: భరోసానే బలంగా**

బీర్ల అనిత చేపడుతున్న సేవా కార్యక్రమాలు కేవలం ఆర్థిక సహాయానికే పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యం, నిరుపేదలకు భరోసా, విద్యార్థులకు భవిష్యత్తుపై నమ్మకం కల్పించేలా కొనసాగుతున్నాయి. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో స్పందించడం ఆమె సేవా కార్యక్రమాల్లో ప్రత్యేకతగా నిలుస్తోంది.

**అయిలయ్యకు తోడుగా ప్రజలకు అండగా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ బీర్ల అనిత తన సేవా కార్యక్రమాలను కొనసా గిస్తున్నారు. బీర్ల ఫౌండేషన్ చైర్‌ప ర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ "ప్రజల కోసం.. ప్రజల మధ్యనే" అనే స్ఫూర్తితో ముందుకు సాగుతు న్నారు. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆమెకు శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరింతకాలం ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నారు.

## పరిశుభ్రత.. పచ్చదనం.. విద్యార్థుల సంక్షేమం

### పెబ్బేరులో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక కార్యాచరణ

**పెబ్బేరు, ఆగస్టు 07 (నినాదం):** వ్యాధుల రహిత పెబ్బేరే లక్ష్యం 9వ వార్డులో ముమ్మరంగా 'ఫ్రైడే-డ్రై డే' పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు వీధులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలోని 9వ వార్డులో శు క్రవారం నిర్వహించిన 'ఫ్రైడే-డ్రై డే' కార్యక్రమంలో ఆయన మున్సిపల్ కమిషనర్ గణేష్‌తో కలిసి పాల్గొన్నారు. కాలనీలోని ప్రధాన వీధులు, డ్రైయిన్లు, ఖాళీ స్థలాలను పరిశీలించిన అధికా రులు పారిశుధ్య నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ ఇళ్లలోని నీటి తొట్లు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ మాట్లాడుతూ చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య పనులను నిరంతరం నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# మహిళల సమస్యలపై ప్రత్యేక గ్రామసభ

- సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం
- సర్పంచ్ కుంజా వినోద్
- తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ




**ములకలపల్లి, ఆగస్టు 07 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహిళల సమస్యల పరిష్కారం కోసం మహిళల గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఈవోలు, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొని మహిళల సమస్యలను విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్నాధపురం గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామ మహిళలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. "అమ్మ పాలు అమృతంతో సమానం -- తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం" అనే సందేశంతో గ్రామంలో ర్యాలీ చేపట్టి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా వినోద్, ఉప సర్పంచ్ జలగం మాధవి, పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ సునేష్, పంచాయతీ సిబ్బంది మరిది సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, సీహెచ్ రామాచారి, కూరం రామకృష్ణ, హెచ్‌ఎం వెంకటనర్సమ్మ, పాల్గొన్నారు.



## రింగిరెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద రాకపోకలు సులభతరం

**ములకలపల్లి, ఆగస్టు 07 ( నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రింగిరెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు దెబ్బతినడంతో తాళ్లపాయి, మంగళిగుట్ట, సుందర్‌నగర్ గ్రామాల ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించారు. దీంతో రింగిరెడ్డిపల్లి బ్రిడ్జి ఇరువైపులా కంకర పోసి రోడ్డును లెవల్ చేయించడంతో ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి, తాళ్లపాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబ్యాడ్జిలతో ప్రభుత్వ పాఠశాలాల్లో

## విధులకి హాజరైన ఉపాధ్యాయులు

**తల్లాడ,ఆగస్టు 7(నినాదం)**
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపులో భాగంగా తల్లాడ మండలం లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జి లతో విధులకు హాజరైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా న్యాయమైన సమస్యల కోసం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు శాంతి యుతంగా విధులకు హాజరువుతూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్నాము అన్నారు. పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6 డిఏ లు వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయులు నిరసన తెలపడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి మా న్యాయమైన డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు గిరిజరాణి, లాల్ సయ్యద్, రామక్రిష్ణ స్వామి, రామారావు, తాళ్లురి. శ్రీనివాస్ రావు, గిరిజదేవి, రత్న కుమారి, ఇమ్మానియేల్ రాజు, గోపాల్, విధ్యాధర, మురళి క్రిష్ణ, స్వరాజ్యలక్ష్మి, రాములు, సైధులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

**మున్సిపల్ చైర్‌పర్సన్**
**డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**

**వైరా, ఆగస్టు 7( నినాదం ):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం 6వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ పనులకు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 వార్డుల్లో, 20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకార చుడుతున్నామని అందులో భాగంగా ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లకు అంచనాలు రూపొందిస్తున్నామని, వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించటమే ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# క్రీడలు ఒత్తిడిని తగ్గించి మేధాశక్తిని పెంపొందిస్తాయి..

**హుజూర్‌నగర్, ఆగస్టు 07 (నినాదం):**
ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీ సాముల రామిరెడ్డి ఆదేశానుసారం శుక్రవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి. శివరామ్ ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యామ్ కుమార్, ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. దీప, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.కే. ఆయేషా సరీన్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మేధాశక్తి, ఏకాగ్రత, క్రమశిక్షణ, సమయపాలన జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. న్యాయవాదులు తమ వృత్తిలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని సూచించారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పోటీతత్వంతో పాటు పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలు అందరికీ స్ఫూర్తిదా యకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాపరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.వి. రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రామావత్ అడవి రాముడు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ధర్నా

**అమరచింత, ఆగస్టు 7, (నినాదం):**
రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో అమరచింతలోని తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మండల కార్యదర్శి జి. ఎస్ గోపి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, రాఘవేంద్ర అజయ్ మాట్లాడుతూ అమరచింత మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మూత్రశాలు ఏర్పాటు చేయాలని ప్రహరీ గోడలు నిర్మించాలని ఖాళీగా ఉన్నావు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు.

## ఆగస్టు 15 లోపు గ్యాస్ కేవైసీ పూర్తి చేయండి

**ములకలపల్లి హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ తానం శ్రీనివాసరావు**

**ములకలపల్లి, ఆగస్టు 07 (నినాదం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగా ఆగస్టు 15లోపు ఈ-కేవైసీ పూర్తి చేయాలని ములకలపల్లి హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ తానం శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ గడువులోపు కేవైసీ చేయించుకోని వినియోగదారులకు గ్యాస్ సబ్సిడీ నిలిపివేయబడటంతో పాటు సాధారణ ధరకు బదులుగా కమర్షియల్ ధరకు గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గత రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం కేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నప్పటికీ, ఇంకా పలువురు వినియోగదారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 15లోపు సమీపంలోని హెచ్‌పీ గ్యాస్ డీలర్ కార్యాలయం లేదా గ్యాస్ డెలివరీ బాయ్ వద్ద సులభంగా కేవైసీ పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కలిగిన లబ్ధిదారులు కేవైసీ చేయించుకోకపోతే అందుతున్న రూ.350 సబ్సిడీ నిలిచిపోతుందని చెప్పారు. అలాగే ఆగస్టు 16 నుంచి కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు కమర్షియల్ రేటుకు సిలిండర్ కొనుగోలు చేయాల్సి రావడంతో రూ.2,500 నుంచి రూ.3,000 వరకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని వివరించారు. అందువల్ల ప్రతి గ్యాస్ వినియోగదారుడు గడువు ముగియకముందే తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసి సబ్సిడీ ప్రయోజనాలను కొనసాగించుకోవాలని తానం శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.



## బాలల కోసం ప్రత్యేక గ్రామసభ

**ములకలపల్లి, ఆగస్టు 07 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాధపురం లో సర్పంచి కుంజ వినోద్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు బోధనా తీరు సిబ్బంది కొరత, తాగునీటి సమస్యలు ఇతర అంశాలపై విద్యార్థుల నుండి వినతులను స్వీకరించారు. పాఠశాల ముగిసిన అనంతరం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించినటువంటి సర్పంచ్ వినోద్, ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్ తో సెల్ ఫోన్ లో మాట్లాడి రాత్రి సమయంలో పాఠశాల వద్ద పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారాల కోసం గ్రామసభ దృష్టికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు గుర్తించినటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇకపై పంచాయతీలు నిర్వహించే గ్రామ సభలో విద్యార్థులు కూడా పాల్గొనాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో ఉన్నటువంటి సమస్యలను కూడా గుర్తించి తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవి, పంచాయతీ కార్యదర్శి సురేష్, పాఠశాల హెచ్‌ఎం, వెంకట నరసమ్మ ఉపాధ్యాయులుజ౹ం రామాచారి కురం రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పూనెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత గడ్డి మందు విక్రయించిన వారిపై
# నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి

- అక్షిత్‌కు న్యాయం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- ఎల్‌హెచ్‌పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్



**డోర్నకల్ /మరిపెడ, ఆగస్టు 07 ( నినాదం):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అక్షజ్ ఫెర్టిలైజర్ షాపులో ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందును విక్రయించడం వల్ల బీచ్‌రాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జరుపుల తండాకు చెందిన జరుపుల అక్షిత్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడని,ఈ ఘటనకు బాధ్యులైన ఫెర్టిలైజర్ షాప్ యజమానితో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ (లంబాడ హక్కుల పోరాట సంఘం) జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిషేధిత గడ్డి మందును అభం శుభం తెలియని పిల్లవాడికి విక్రయించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణమైన షాప్ యజమానిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిషేధిత మందులు విక్రయించబడుతున్నాయని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ప్రతి నెలా ఫెర్టిలైజర్ షాప్ యజమానులతో సమావేశాలు నిర్వహించి నిషేధిత మందుల విక్రయాన్ని అరికట్టే చర్యలు చేపట్టాలని సూచించారు.ఒకవైపు యువతను మంచి మార్గంలో నడిపించేందుకు, మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కృషి చేస్తోందని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందనే సందేశాన్ని ఇస్తోందన్నారు. అయితే కొంతమంది యువత క్షణికావేశానికి లోనై ప్రాణాలు కోల్పోతూ తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని ఒక్క క్షణంలో చెదరగొట్టే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజమంతా బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిషేధిత పురుగుమందులను విక్రయించే వారిపై కఠిన చట్టాలు అమలు చేసి, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువత క్షణికావేశంలో ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళనకరమని, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు.జరుపుల అక్షిత్‌కు ఏదైనా అపాయం జరిగితే ఆ కుటుంబానికి పూర్తిస్థాయి నష్టపరిహారాన్ని ఫెర్టిలైజర్ షాప్ యజమాని భరించాలని, అలాగే సంబంధిత అధికారులను కూడా బాధ్యులను చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ డిమాండ్ చేసింది. లేదంటే సంఘం ఆధ్వర్యంలో వేలాది మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించింది.ప్రస్తుతం చికిత్స పొందుతున్న అక్షిత్ త్వరగా కోలుకోవాలని సేవాలాల్ మహారాజ్‌ను ప్రార్థిస్తున్నట్లు భూక్య రామ్మూర్తి నాయక్ తెలిపారు.ఈ సమావేశంలో తేజావత్ మోహన్ నాయక్, గుగులోతు కవిత, రాజు నాయక్, బావా సింగ్ నాయక్, మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కదం తొక్కాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపు
- 10న ‘ జైలు భరో ‘ జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం




**కొత్తగూడెం, ఆగస్టు 07 ( నినాదం):**
కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మికుల కూలి పెంచుట కోసం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించుట కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమిస్తున్న పోరాటంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ, కార్పొరేట్ విధానాలు ఆలంబిస్తున్న మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10వ తేదీన జైలుభరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తగూడెం పట్టణంలో ఉన్న కార్మికుల పని ప్రాంతాల్లో సభలు నిర్వహించడం జరిగింది.. సింగరేణి మెయిన్ స్టోర్ వద్ద జరిగిన సభలో భూక్యా రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల ను కార్పొరేట్ కంపెనీలకు దానోహం చేస్తున్న మోదీ సర్కారు, వేతనాల్లో కోతలు పెట్టి, పని గంటలు పెంచి వారి శ్రమను దోచుకుంటున్న పద్ధతి కి వ్యతిరేకంగా కార్మికులు నడుం బిగించి ఉద్యమించాలని పిలుపినీచ్చారు. మరోవైపు వ్యవసాయ కార్మికులు రోజు పని లేక పని ఉన్న రోజు చాలీచాలని వేతనమిస్తూ కూలీల కంటే హీనంగా చూస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసివేసి వి బి జి రామ్ అనే పేరు పెట్టి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే పద్ధతుల్లో కార్మికుల కడుపు కొట్టి వారి భూములను కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పే పద్ధతి కి వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు చైతన్యవంతమై మోడీ సర్కార్ ను నిలదీయాలని వారన్నారు. రైతాంగ సమస్యలు రోజు రోజుకు తీవ్రమవుతున్న తీరు చూస్తుంటే భారతదేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేలా ఉందన్నారు. కనీసం విత్తనాలు కూడా రైతులకు అందించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతూ ఆత్మహత్యలను ప్రేరేపించే విధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ గిట్టుబాటు ధర కల్పించకుండా చేస్తున్న రైతాంగ వ్యతిరేక పద్ధతులపై కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక వర్గం ,వ్యవసాయ కార్మికులు ,రైతాంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలన్నారు కార్పొరేట్ కంపెనీలకు తాకట్టుపెట్టి విధానాన్ని రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దయ్యే వరకు ఉద్యమించాలన్నారూ. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న జైలువరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశాన్ని వదిలి వెళ్లాలని 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు .అదే స్ఫూర్తితో నేడు క్విట్ మోడీ ట్విట్ కార్పోరేట్స్ అనే నినాదంతో ఆగస్టు 10వ తేదీన భారతదేశ వ్యాప్తంగా సకల కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించబోతున్నారని తెలిపారు. అందులో భాగంగా కొత్తగూడెం కేంద్రంగా ఆగస్టు 10వ తేదీన జైల్ భరో కార్యక్రమానికి వందలాదిగా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సక్రం ,రాణి, డి. వెంకటేశ్వర్లు, వెంకట్ ,రాధా, గోవిందు అజ్మీర శీను, భంగి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు పునరుద్ధరించాలి
**ధనుంజయ నాయుడు**

**పాలకవీడు,ఆగస్టు 7(నినాదం):**
బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. పాలకవీడు మండలం గుండ్లపాడు గ్రామంలో సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను ప్రారంభించి మాట్లాడారు. ధరల పెరుగుదల అరికట్టాలని, యువతకు ఉపాధి కల్పించాలని, రైతులకు మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



## దొంగల ముఠా అరెస్ట్..

- వైన్స్‌లో చోరీ.. బైక్ దొంగతనం చేదించిన పోలీసులు
- మద్యం బాటిళ్లు, నగదు, కారు, బైక్ స్వాధీనం

**మహాముత్తారం, ఆగస్టు 7 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం పోలీసులు వైన్స్‌లో చోరీ, ద్విచక్ర వాహన దొంగతనం కేసును ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, యామన్‌పల్లిలోని తెలంగాణ వైన్స్‌లో చోరీ చేసినట్లు, అలాగే హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ మండలం ముగ్దంపూర్ కు చెందిన భూతం ఆంజనేయులు, సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లకు చెందిన మహంకాళి కమల్, కరీంనగర్ మండలం హనుమాన్ నగర్ మండలపల్లికి చెందిన శివరాత్రి అభిలాష్, పెద్దపల్లి మండలం ఎలిగేడుకు చెందిన కవ్వంపల్లి అరుణ్ (17)లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 5 కేఎఫ్ లైట్ బీర్ బాటిళ్లు, 25 రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిళ్లు, రూ.5,000 నగదు, చోరీకి వినియోగించిన స్విఫ్ట్ కారు, రెండు స్మార్ట్‌ఫోన్లు, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి, స్వాధీనం చేసుకున్న ఆస్తులతో పాటు కోర్టులో హాజరుపరిచేందుకు తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై జి. రమేష్ తెలిపారు.



## మట్టపల్లిలో కృష్ణమ్మకు హారతి

**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 07(నినాదం):**
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం మరియు గరుడ సేవ దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనర సింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించ బడినది. మధ్యాహ్నందేవాలయం అన్నదానంలో 110మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.సాయంత్రం ఆలయ అర్చకులు కృష్ణమ్మకు హారతులు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## ముస్కు నరేందర్ రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, ఆగస్టు 7 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ లోని, బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి మామగారు ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



**తొర్రూరు, ఆగస్టు 7 (నినాదం):**
తొర్రూరు పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ అధికారి ఏవో రామ్ నర్సయ్య, ఎస్సై మహేందర్ రెడ్డి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, మందుల నిల్వలను పరిశీలించారు. నిషేధిత లేదా నిబంధనలకు విరుద్ధంగా పారాక్వాట్ (పారా క్యాట్) గడ్డి మందులను విక్రయిస్తే సంబంధిత దుకాణ దారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు నాణ్యమైన మరియు అనుమతించబడిన వ్యవసాయ ఉత్పత్తులనే విక్రయించాలని సూచించారు. విత్తనాలు విక్రయాలు చేపట్టే రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా అభిమాన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

## చేనేత కళాకారులు ఆత్మీయ సమ్మేళనలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు ,ఆగస్టు 7 (నినాదం)**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని, మునుగోడు నియోజకవర్గం. చండూరు మున్సిపాలిటీలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన, చేనేత కళాకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ. నేతన్నలందరికీ హృదయపూర్వక నమస్కారాలు మరియు చేనేత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరిశ్రమను, ఈ వృత్తి పైన ఆధారపడిన నేతన్నలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. వ్యవసాయం తర్వాత అంత పెద్ద వృత్తి చేనేత వృత్తి అని తెలిపారు.ఆధునిక పరికరాలు రావడంతో ఈ వృత్తిపై ఆధారపడి జీవించడం కష్టమైందని అన్నారు.2009 లో చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి గట్టుప్పల్ లో ఒక చేనేత కుటుంబానికి సహాయం చేశానని, అనంతరం చేనేతన్న లతో హైదరాబాదులో మీటింగ్ పెట్టి అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి ద్వారా సొసైటీలకు రుణమాఫీ చేయించానని వారు గుర్తు చేశారు. మీ సమస్యల కోసం ప్రభుత్వంతో కొట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. 50 సంవత్సరాలు నిండిన నేతన్నలకు పెన్షన్స్, రుణాలు, అర్హులందరికీ జియో టాగ్స్, ఆప్కో ద్వారా చేనేత చీరల విక్రయం లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గత ప్రభుత్వం సొసైటీలకు ఎన్నికలు నిర్వహించ లేదని ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికలను నిర్వహించామని అన్నారు. కేసీఆర్ జమానాల అప్పులు చేశాడని దానివల్లనే ప్రజలు గద్దె దించారని, ఇప్పుడున్న ప్రభుత్వం చేయాలన్న సంకల్పం ఉంది వీలైనంతవరకు చేస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ సమర్ధంగా ముందుకు వెళ్తుంది ఈ ప్రజా ప్రభుత్వం. ఎమ్మెల్యే పదవి అనేది కిరీటం కాదని ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేయాలని మీరు నా మీద పెట్టిన బాధ్యత అని గుర్తు చేశారు.సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వెంటబెట్టుకొని మీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తామని అన్నారు.నా అభిమాన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని,నేటి రాజకీయాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి వ్యక్తి కనపడరని గుర్తు చేశారు. పార్లమెంటులో తెలంగాణ కోసం ఎంపీలుగా కొట్లాడుతుంటే ఎన్నోసార్లు ఫోన్ చేసి పిలిపించుకొని మాతో చర్చించేవారు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో ఆయనతో కలిసి పనిచేశామని,ఆయన చిన్న కొండూరు( మునుగోడు నియోజకవర్గం పాత పేరు) నియోజకవర్గానికి గతంలో ఎమ్మెల్యే గా, ఆయన ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గనికి నేను ప్రాతినిధ్యం వహించడం నిజంగా నా అదృష్టం అని మనసులో మాట చెప్పారు.

# ఆహారం ఔషధంగా మారాలంటే
# సేంద్రియ వ్యవసాయం మంచిది

- మునుగోడు నియోజకవర్గం లో రైతులను పామ్ ఆయిల్ సాగు చేసేలా ప్రోత్సహించాలి
- ప్రతి గ్రామం నుండి సిన్సియర్ గా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను ఎంపిక చేయండి
- చండూరు మండల పరిషత్ కార్యాలయం సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ఆగస్టు 7 (నినాదం):**

మునుగోడు నియోజకవర్గం. చండూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సామర్ధ్య వృద్ధి కార్యక్రమాలపై చండూరు మండల పరిషత్ కార్యాలయంలో, అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులతో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ సమావేశంలో చండూరు మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలను 17 శాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వ్యవసాయం ఉద్యానవన శాఖకు సంబంధించి జరిగిన చర్చలో మునుగోడు నియోజకవర్గం లో ఆయిల్ ఫామ్ సాగులో రైతులకు అయ్యె ఖర్చు వచ్చే లాభాలకు సంబంధించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.. మునుగోడు నియోజకవర్గం లో రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మల్లేల అధికారులు రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.. ఆయిల్ ఫామ్ సాగును పెద్దఎత్తున పెంచేలా చర్యలు తీసుకోవాలని మునుగోడు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు..ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం అంతా కల్తిమయమైపోయిందని ఆహారం ఔషధంగా మారాలంటే సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.. సేంద్రియ వ్యవసాయం అంటేనే మునుగోడు నియోజకవర్గం గుర్తొచ్చేలా ఇప్పటి నుండే రైతులను ప్రోత్సహించాలని కోరారు.. ప్రతి గ్రామం నుండి సిన్సియర్గా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను ఎంపిక చేసి వారి ద్వారా మిగతా రైతులను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు.. సేంద్రియ పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే బాధ్యత నాదని భవిష్యత్తులో మునుగోడు నియోజకవర్గ సేంద్రియ పంటలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సమావేశంలో, ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, చండూరు మండల వివిధ శాఖల అధికారులు, చండూరు మండల గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**కమలాపూర్,ఆగష్టు 7 (నినాదం)**

మండలంలోని మర్రిపల్లిగూడెంలోని శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసిన అమ్మవారి ఫోటోతో పాటుగా విద్యార్థినులు బోనాలు తలపై పెట్టుకుని నృత్యాలు చేశారు.విద్యార్థుల పోతరాజు విన్యాసాలు, విద్యార్థుల ప్రత్యేక వేషధారణతో పాఠశాల సందడిగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లింగా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పండగలు,మన ఆచార సంప్రదాయాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## వైరా ఒకటవ వార్డులో డ్రైనేజీ నిర్మాణాలకు కోటి రూపాయల నిధులు మంజూరు

**వైరా ఆగస్టు 7( నినాదం ):**

వైరా మున్సిపాలిటీ 1వ వార్డు డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఒక కోటి నిధులు మంజూరు అయ్యాయని ఆ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులు డ్రైనేజీ పనులకు కొలతలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఒకటో వార్డులో అన్ని బజార్లలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని అన్నారు. ఒకటో వార్డు అభివృద్ధికై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిధులు కేటాయించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకటో వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్న కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ ను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న, దుగ్గిరాల జాకోబ్,అమర్లపుడి ఆదం, మోరు ప్రభాకర్,పుల్లూరి పుల్లూరి మహేష్, దుగ్గిరాల పెద్ద సామెలు,రాయపూడి కన్నయ్య,వేముల శ్రీనాథ్,తాళ్లూరి జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, ఆగస్టు 7(నినాదం)**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్ శుక్రవారం ఖమ్మంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.అనంతరం తాజా రాజకీయాల పై చర్చించారు. తల్లాడ మండలంలోని కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు కొత్త పెన్షన్ల గురించి మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం రాజకీయాల గురించి మంత్రి కి రమేష్ కొన్ని విషయాలు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కొత్త పెన్షన్లు,కొత్త రేషన్ కార్డులు అందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేయండి

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో వసతులు కల్పించాలి
- హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్ రవి

**కమలపూర్ ,ఆగస్టు 7 (నినాదం)**

కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ ఎన్ రవి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఎన్ రవి అధికారులను ఆదేశించారు.ఇళ్ల సముదాయంలో ప్రస్తుతం ఉన్న వసతులు, ఇళ్ల పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇళ్ల ప్రారంభోత్సవం, అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఇన్చార్జి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ర్యాండమైజేషన్ ద్వారా ఇళ్ల కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించనున్న దృష్ట్యా సదుపాయాలను వేగవంతంగా కల్పించాలని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, ఎంపీడీవోలను ఆదేశించారు. గూడూరులో 50, మర్రిపల్లి గూడెంలో 50, కమలాపూర్ లో 302 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇళ్ల సముదాయంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల సర్పంచులు బండి వనజ, పబ్బు సతీష్, కదురు కవిత, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ దేవిక,తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు పట్ల అప్రమత్తత అవసరం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు

**ఖమ్మం, ఆగష్టు 07(నినాదం ):**

జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాము కాటు ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నాయి, వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా పాములు, ఇతర విషకీటకాలు తమ బొరియలు మరియు నివాసాల నుండి బయటకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు మరియు పొలం పనులు చేసే కూలీలు పాము కాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో పాము కాటుకు ఇచ్చే నిరోధక ఇంజక్షన్, తగినంత అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,రైతులు, పొలం పనులు చేసే కూలీలు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా కాళ్లకు చెప్పులు ధరించడం,పొలాల్లో పనులు చేసేటప్పుడు, గడ్డి కోసేటప్పుడు తప్పనిసరిగా కాళ్లకు ఎత్తైన బూట్లు మరియు చేతులకు తొడుగులు ధరించాలి,చీకటి వేళల్లో లేదా రాత్రి పూట పొలాలకు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టార్చ్ లైట్ ఉంచుకోవాలి, కర్రతో శబ్దం చేయడం,దట్టమైన గడ్డి, చెత్తాచెదారం లేదా పొదలు ఉన్న ప్రాంతాల్లో నడిచేటప్పుడు కర్రతో నేలపై తడుతు శబ్దం చేస్తూ ముందుకు



సాగాలి,శబ్దానికి పాములు దూరంగా వెళ్లిపోతాయి, చేతులు నేరుగా పెట్టకపోవడం: రాతి గుట్టలు, చెట్ల తొర్రలు, బొరియలు లేదా పాత సామగ్రి ఉన్న ప్రదేశాల్లో ఆలోచించకుండా నేరుగా చేతులు పెట్టకూడదు, ఇంటి పరిసరాల పరిశుభ్రత,నివాస ప్రాంతాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, పొదలు మరియు చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి,ధాన్యం నిల్వలు ఉన్న చోట ఎలుకలు చేరకుండా చూసుకోవాలి, ఎందుకంటే ఎలుకల కోసం పాములు వచ్చే అవకాశం ఎక్కువ, పాము కాటుకు గురైతే భయం వద్దు,పాము కాటుకు గురైన వ్యక్తి భయాందోళనకు గురికాకుండా ధైర్యం చెప్పాలి భయపడటం వల్ల గుండె వేగం పెరిగి విషం వేగంగా శరీరమంతా వ్యాపిస్తుంది,కదలికలు నిలిపివేయాలి,కాటు వేసిన చేయి లేదా కాలును ఎక్కువగా కదల్చకుండా నిశ్చలంగా ఉంచాలి. నాటు వైద్యం చేయవద్దు,మంత్రాలు, మూలికలు లేదా నాటు వైద్యం నమ్మి కాలాన్ని వృథా చేయకూడదు, కోతలు పెట్టకూడదు కాటు వేసిన చోట కత్తితో కోయడం, నోటితో విషాన్ని పీల్చే ప్రయత్నం,చేయడం లేదా రక్తం సరఫరా ఆగిపోయేలా గట్టిగా కట్టు కట్టడం వంటివి చేయకూడదు,వెంటనే ఆసుపత్రికి తరలించాలి, బాధితుడిని వీలైనంత త్వరగా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గానీ, ప్రభుత్వ ఆసుపత్రికి గానీ తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాము కాటుకు అవసరమైన ఉచిత వైద్యం, మందులు నిరంతరం అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కోరారు.

# ఎంపీడీఓ కార్యాలయం ను ఆకస్మికంగా సందర్శించిన పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత

**డిప్యూటీ కమిషనర్ విద్యాలత ను సన్మానించిన తల్లాడ మండల పరిషత్ అధికారులు**

**తల్లాడ,ఆగస్టు7(నినాదం)**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత ఆకస్మికంగా సందర్శించారు.ఆమె నేరుగా మండల పరిషత్ కార్యాలయం కి విచ్చేసినారు. అప్పటి కప్పుడు ఎంపీడీఓ శ్రీధర్ రాజు కార్యదర్శులు అందరిని పిలిపించి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆమె పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలు గుర్తించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు.వర్ష భావం వలన వ్యవసాయ పనులు సరిగా జరగనందున ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటికీ 76 పంట కుంటలు గుర్తించటం జరిగింది అని



ఎంపీడీఓ శ్రీధర్ రాజు పంచాయతీ రాజ్ డిప్యుటీ కమిషనర్ కు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యం మేరకుప్రతిగ్రామపంచాయతీలో 20 పంట కుంటలు గుర్తించి ఈనెల 12వ తేదీ లోపు జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపాలని సూచించారు .ఈ విషయంలో ఏ. ఈ. ఓ లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ,మహిళా సంఘ నాయకులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసి కంప్యూటరీ కరణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ చలపతి, కల్లూరు డి ఎల్ పి వో విజయ లక్ష్మీ, అదనపు పీ.డీ శిరీష, ఎంపీడీఓ అంబటి శ్రీధర్ రాజు, భాగ్యశ్రీ,ఎంపీవో జి వి ఎస్ నారాయణ, హరికృష్ణ, ఎస్.బీ.ఎం డీ.పీ.ఎం అనూప్, మండల పరిషత్ కార్యాలయ సూపరి డెంట్ వాణిశ్రీ,తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను అత్యంత ప్రామాణికంగా రూపొందించాలి

- డైరెక్టర్ భారతి హోళీ కేరి
- సమాచారంలో నాణ్యత, ఖచ్చితత్వానికే ప్రథమ ప్రాధాన్యం..
- కలెక్టర్లతో సెన్సస్ ఆపరేషన్స్ సంచాలకుల వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, ఆగస్టు 7 (నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జిల్లాల వారీగా ప్రచురిస్తున్న 'జిల్లా జనగణన హ్యాండ్‌బుక్' ను అత్యంత ప్రామాణికంగా, ఖచ్చితత్వంతో రూపొందించాలని రాష్ట్ర జనగణన సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్) భారతి హోళీ కేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో డీసీహెచ్‌బీ తయారీ, కార్యాచ రణపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. భద్రాద్రి కొత్తగూడెం ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**పాలనా విధానాలకు దిక్సూచి డీసీహెచ్‌బీ**

ఈ సందర్భంగా భారతి హోళీ కేరి మాట్లాడుతూ, ప్రతి జిల్లాకు ప్రత్యేక హ్యాండ్‌బుక్‌తో పాటు జీహెచ్‌ఎంసీ, జీడబ్ల్యూఎంసీలకు విడిగా ప్రచురిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ గ్రామం, పట్టణ స్థాయి వరకు జనాభా, సామాజిక, ఆర్థిక, మౌలిక వసతుల సమగ్ర వివరాలు ఇందులో పొందుపరుస్తామన్నారు. భవిష్యత్ ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, ప్రణాళికలకు ఇది ప్రామాణిక పత్రంగా ఉపయోగపడుతుందన్నారు. 2025 డిసెంబర్ 31 నాటికి అందుబాటులో ఉన్న అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

**ఆగస్టు 10 నుంచి సమగ్ర కార్యాచరణ**

హ్యాండ్‌బుక్ రూపకల్పనకు సంబంధించి స్పష్టమైన కాలపట్టికను డైరెక్టర్ వెల్లడించారు. ఆగస్టు 10 నుంచి 21 వరకు శాఖల వారీగా సమాచార సేకరణ చేపట్టాలని, ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 8 వరకు డేటా నమోదు, క్షుణ్ణంగా పరస్పర పరిశీలన చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 8 లోపు భౌగోళిక స్వరూపం, సామాజిక స్థితులు, అభివృద్ధి సూచికలతో కూడిన 'జిల్లా సమగ్ర పరిచయం' సిద్ధం చేయాలన్నారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు తుది ధృవీకరణ పూర్తిచేసి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం సవరించిన అనంతరం హ్యాండ్‌బుక్ పార్ట్-ఎను రాష్ట్ర కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు.

**నిర్ణీత గడువులోగా పంపుతాం: కలెక్టర్ అంకిత్**

జనగణన సంచాలకులు జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లాలో అక్షరాలా అమలు చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని శాఖల నుంచి అధికారిక డేటాను సేకరించి, క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించిన అనంతరం నిర్ణీత కాలపట్టిక ప్రకారం రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తామని వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ప్రణాళికాధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పంచాయతీ ప్రణాళికలే కీలకం

- జిల్లా కలెక్టర్ అంకిత్
- ప్రతి మండలం రెండు ప్రధాన లక్ష్యాలను ఎంపిక చేయాలి.. 25 శాతం ప్రాజెక్టు ఆధారిత కార్యకలాపాలు చేపట్టాలి

**కొత్తగూడెం, ఆగస్టు 7 (నినాదం):**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసానికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు అత్యంత సమర్థవంతమైన సాధనాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఙూణూ), మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (వీణూ) రూపకల్పనపై శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ూణ+ం) సాధనలో పంచాయతీల భాగస్వామ్యం ప్రాధాన్యమైనదని తెలిపారు.

**మండలానికి రెండు ప్రాధాన్యత లక్ష్యాలు**

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ప్రతి మండలం తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రెండింటిని ప్రాధాన్య అంశాలుగా ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా లక్ష్యాలకు సంబంధించిన కనీసం 25 శాతం ప్రాజెక్టు ఆధారిత కార్యకలాపాలను మండల ప్రణాళికల్లో తప్పనిసరిగా చేర్చాలన్నారు. వీణూ రూపకల్పనకు ఎంపీడీవోలు, ఙూణూ రూపకల్పనకు జెడ్పీ సీఈఓ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి గణాంకాలు, ప్రతిపాదనలను సకాలంలో అందించి ప్రణాళికల రూపకల్పనకు




సహకరించాలని ఆదేశించారు.

**గ్రామీణ ఆదాయ మార్గాలు, నిధుల సమన్వయం**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ వనరుల పెంపునకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సేంద్రీయ వ్యవసాయం, ఉత్పత్తుల బ్రాండింగ్, స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం వంటి ప్రాజెక్టులను అందులో చేర్చాలన్నారు. వివిధ శాఖల నిధులు, పథకాలను సమన్వయం చేసుకుంటూ (ఫండ్ కన్వర్జెన్స్) గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి ప్రాధాన్య క్రమంలో పనులు గుర్తించాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టుకు అంచనా వ్యయం, నిధుల వనరు, అమలు గడువు స్పష్టంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ప్రణాళిక అధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...
- ఆగస్టు 15 నుంచి ఆసరా పింఛన్లు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తిరుమలాయపాలెం (నినాదం ఆగస్టు 7 )**

శుక్రవారం మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డి గూడెం గ్రామంలో రూ.2.10 కోట్ల వ్యయంతో తిప్పారెడ్డిగూడెం నుండి రాకాసి తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, పాతర్లపాడు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, రాజారాం గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో రాజారాం నుండి తుమ్మగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తిప్పారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.35.55 కోట్లు, హైదర్ సాయిపేట గ్రామానికి రూ.37 కోట్లు, పాతర్లపాడు గ్రామానికి రూ.29.25 కోట్లు, రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి అంతర్గత సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వంతెనలు, ఇతర మౌళిక వసతుల కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు.

హైదర్ సాయిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా అందించిన శ్రీనుకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వాటి ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న పరిస్థితులను ఎవరూ మర్చిపోలేరని పేర్కొన్నారు. ఎకరాకు రూ.6



వేల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశామని, రైతులు పండించే అన్ని రకాల పంటలను ప్రభుత్వం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని వివరించారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి దశలో 4.5 లక్షల ఇండ్లు, రెండవ దశలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రొసీడింగ్స్‌తో పాటు ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులను కూడా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్మాణ పురోగతిని పరిశీలించి బిల్లుల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పారు.ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కొత్త పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, సంక్షేమ పథకాల అమలులో అర్హతే ఏకైక ప్రామాణికమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ ఆర్ ఐ లక్ష్మణ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ సర్పంచ్ లు కర్నాటి రాజేంద్రప్రసాద్ బత్తుల రవికుమార్ జడల సుష్మ రమేష్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి బానోత్ సిమ్లా నాయక్ కుంభం మహేష్ ఉప సర్పంచ్ పుసులూరి రమేష్ పోట్ల కిరణ్ వనవాసం నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బోల్లి కొండ రాజశేఖర్ లంజపల్లి శ్రీనివాస్ నందిపాటి మల్లికార్జున్ అంగిరేకుల సతీష్ యాదవ్ మందుల అరుణ ఉప్పునూతల నాగేశ్వరరావు కట్కూరి శ్రీనివాసరెడ్డి మోరపాక నాగయ్య, ఓర వెంకటేశ్వర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాను ఘనంగా సన్మానించిన టీఎస్ జేఏసీ జిల్లా చైర్మన్

**తిరుమలాయపాలెం (నినాదం ఆగస్టు 7)**

గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తన సొంత ఖర్చులతో రేకుల షెడ్ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయురాలు ఇందిరాపై పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె చేసిన సేవను గుర్తిస్తూ ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలకు రూ.30 లక్షలతో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు కలిసి ఉపాధ్యాయురాలు ఇందిరాను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయురాలు ఇందిరా చేసిన సేవ ప్రతి ఉపాధ్యాయుడికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించడంతో పాటు, విద్యార్థులకు సరైన వసతి, రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో స్వంత నిధులతో రేకుల షెడ్ నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా కథనానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమని తెలిపారు. నూతన భవనం నిర్మాణంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కలుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయురాలు ఇందిరా కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డికొప్పుల రాజు మాజీ సర్పంచ్ ఉన్నం వీరభద్రం గడ్డికొప్పుల సుధాకర్ దాసరి మెరిషమ్మ గడ్డికొప్పుల కిరణ్ ఎరగానీ సరస్వతీ గడ్డికొప్పుల ప్రసాద్ చింతపల్లి వీరబాబు కొప్పుల బాబు పేరం భార్గవి విసంపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## రవి బాలనికేతన్ స్కూల్ 'సిల్వర్ జూబ్లీ' వేడుకలకు ఎస్పీకి ఆహ్వానం

- గణేష్ కుప్పాల బృందం మర్యాదపూర్వక కలయిక..
- ఆగస్టు 9న కొత్తగూడెంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొత్తగూడెం, ఆగస్టు 7 (నినాదం):**

రవి బాలనికేతన్ హైస్కూల్ 1999--2000 పదో తరగతి బ్యాచ్ 25వ వార్షిక (సిల్వర్ జూబ్లీ) పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజ్, ఐపీఎస్‌ని నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించారు. గురువారం ఎన్ఆర్ఐ గణేష్ కుప్పాల నాయకత్వంలోని పూర్వ విద్యార్థుల బృందం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజును ముఖ్య అతిథిగా విచ్చేసి తమను ఆశీర్వదించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**ఆగస్టు 9న 'రీకనెక్ట్ -- రీకలెక్ట్ -- రీజోయ్స్'**

ఈ వేడుకల వివరాలను ఎన్ఆర్ఐ గణేష్ కుప్పాల మీడియాకు వెల్లడిస్తూ.. 1999--2000 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం దేశవిదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. పాతికేళ్ల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకునేందుకు, ఒకే వేదికపైకి వచ్చేందుకు 'రీకనెక్ట్ - రీకలెక్ట్- రీజోయ్స్' (తిరిగి కలవడం - జ్ఞాపకాలు నెమరువేసుకోవడం - ఆనందించడం) అనే నినాదంతో ఈ సిల్వర్ జూబ్లీ మిలనాన్ని రూపకల్పన చేసినట్లు చెప్పారు.

**ఎస్ఎస్ కన్వెన్షన్‌లో రోజంతా సంబరాలు**

ఈ సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్ వేడుకలు 2026 ఆగస్టు 9వ తేదీ (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెంలోని ఎల్‌డీ పల్లిలో ఉన్న ఎస్ఎస్ కన్వెన్షన్‌లో అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో నాటి గురువులను, పూర్వ విద్యార్థులను, వారి కుటుంబ సభ్యులను సన్మానించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 1999--2000 బ్యాచ్‌కు చెందిన ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి : కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఆగస్టు 7 (నినాదం):**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరుతడి పంటలు, స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీ, వన మహోత్సవం అంశాలపై మంత్రులు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

**ఇరిగేషన్ బోర్డు భేటీలు, తాగునీటి ప్రాధాన్యత**

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు మాట్లాడుతూ, రిజర్వాయర్లలో ఉన్న నీటి నిల్వలను, భవిష్యత్ అవసరాలను బేరీజు వేసుకుంటూ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆగస్టు 8న ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (×ూదీ) సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వచ్చే వేసవి వరకు తాగునీటి కొరత రాకుండా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలన్నారు. ఇక ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి, కొత్త సామాజిక భద్రతా పెన్షన్ల మంజూరుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

**పంట కుంటల నిర్మాణంపై దృష్టి**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వర్షపాతం, నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ాజూలకు స్పష్టం చేశారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా క్షేత్రస్థాయిలో పంట కుంటల (ఖీుతీఎ్రాశీఅం) నిర్మాణాన్ని ప్రోత్సహించాలన్నారు. ఆగస్టు 15 నాటికి స్మార్ట్ రేషన్ కార్డులు, పెన్షన్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత అధికారులదేనని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి అనూష, సీపీఓ సునీత, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.